# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 15 ఫిబ్రవరి , 2025 | పేజీలు :08


## వడగాలుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

*** కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**వేసవి వడగాడ్పుల నష్టాల నియంత్రణకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో వేసవి వడగాల్పుల నేఫథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేఫథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న టీచర్లు, కార్యకర్తల ద్వారా గ్రామాలలో ప్రచారం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు సంబందించి సమయాలను చేంజ్ ఏయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ రజిత, ఇంచార్జీ డిపిఓ శేషాద్రి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రోగ్రాం ఆఫీసర్లు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సంబంధిత ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును కలిగి ఉండేలా
# చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:**ప్రతి ఒక్కరు ఆధార కార్డును కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం హైదరాబాదు ప్రాంతీయ ఆధార్ కార్యాలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని అధార్ కేంద్రాలలో సులువుగా ఆధార్ నమోదు,పేరు,చిరునామ తదితర వివరాలు మార్పులు, చేర్పులు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి లో గల ప్రధాన తపాలా కార్యాలయంలో పూర్తిస్థాయి ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని నూతన ఆధార్ కార్డు,ఆధార్ లో మార్పు చేర్పులు చేసుకోవడచ్చునని తెలిపారు.ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.ఇప్పటికే జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలు,బ్యాంకులలో ఆధార్ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసుపత్రుల్లో శిశువులు జన్మించిన వెంటనే వారి తల్లిదండ్రులు నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకొని శిశువులకు తగు ధ్రువీకరణ పత్రాలను మంజురు చేయాలన్నారు.ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులకు సంబంధించి సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు.త్వరలోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి,ఆధార్ కార్డులలో తప్పుగా ముద్రించబడిన వివరాలను సరిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.అన్ని పాఠశాలలను విద్యార్థుల యొక్క ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నట్లుగా గుర్తిస్తే వాటిని సరి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి,డిఈఓ పి.రామారావు,పోస్ట్ మాస్టర్ వెంకటరావు,డిటిడిఓ అం బాజీ,సిడిపిఓ నాగలక్ష్మి,లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ అభిలాష అభినవ్ ..



## విద్యావేత్త వీఎన్ఆర్‌ను ఎమ్మెల్సీగా గెలిపిద్దాం




**ప్రజాపక్షం/ధర్మపురి :**ఎమ్మెల్సీ బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా. వి.నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం రోజున ధర్మపురి పట్టణంలోని బ్రహ్మణ సంఘంలో పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మన ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోపే దాదాపు 56వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గడప గడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలని కోరారు.

నరేందర్ రెడ్డి అంటే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిగా అందరికి సుపరిచితులని అన్నారు. విద్యపట్ల ఉద్యోగాల కల్పనపై అనుభవం ఉన్న వ్యక్తి అని, కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు అందరూ మీ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని మరి మరి కోరుతున్నానని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని వారి అన్ని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అంతకుము ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో పాటు ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని అడ్లూరి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, వేముల సుభాష్, నిశాంత్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోపిక, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మంచం వేసి పడుకుని
# వినూత్న నిరసన

**ప్రజాపక్షం/ముత్తారం :** తాడిచర్ల బ్లాక్ 1, 2 ఇసుక క్వారీ నుంచి వందలాది లారీలతో ఇసుకను తరలిస్తున్న క్రమంలో తాము ఇబ్బందులకు గురవుతున్నామని ఆరోపిస్తూ ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధి రంగయ్యపల్లి గ్రామానికి చెందిన కర్రె రాంచంద్రం అనే వ్యక్తి శుక్రవారం వినూత్నంగా నిరసన తెలిపాడు. రహదారిపై మంచం వేసుకొని పడుకొని ఇసుకను తరలిస్తున్న లారీలను అడ్డుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా తాడిచర్ల బ్లాక్ 1, 2 ఇసుక క్వారీ నుంచి వందలాది లారీలతో ఇసుకను తరలిస్తున్న కారణంగా దుమ్ము, దూళి లేచి ఇండ్లలో పడుతుందని, దీంతో తాగే నీటిలో, తినే అన్నంలో సైతం దుమ్ము, దూళే కనిపిస్తుందని, ఈ దుమ్ము, దూళి కారణంగా శ్వాస తీసుకునేందుకు తను అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాకుండా వందలాదిగా లారీలు రాకపోకలు కొనసాగించడంతో రహదారి పూర్తిగా దెబ్బతిని మట్టి రోడ్డును త లపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక క్వారీలను నిలిపివేయాలని విజ్ఞప్తి చే శారు.



## మాల మహానాడు బంద్ ప్రశాంతం

**ప్రజాపక్షం/మల్లాపూర్:**ఎస్సివర్గీకరణ నిరసిస్తూ రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వగా శుక్రవారం మండల వ్యాప్తంగా విజయవంతం అయ్యింది. ప్రయివేట్ స్కూల్ స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాయి. ముత్యంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల తెరిచి ఉండడంతో మాల మహానాడు నాయకులు స్కూల్ బంద్ చేయించారు. బంద్‌లో పాల్గొన్న వారిలో చింతల రమేష్ దామ రాజేష్, శ్రీనివాస్, దామ అంబేద్కర్ దౌడే, దేవరాజు తదితరులు ఉన్నారు.

## వాగేశ్వరి ఫార్మసిలో ఫ్రెషర్స్ డే

**ప్రజాపక్షం/తిమ్మాపూర్:**మండలంలోని రామకృష్ణ కాలనీ పంచాయతీ పరిధిలోని వాగేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసుటికల్ సైన్సెస్‌లో నూతన విధ్యార్థులకు శుక్రవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు క్రమశిక్షణ, నిబద్దత, పట్టుదల, సమయపాలన పాటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఫార్మా రంగం అనేది మానవ మనుగడ ఉన్నంతవరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సంధర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా.డి.శ్రీనివాస్‌రెడ్డి, మెంబర్లు వి.వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్ రామకృష్ణ, డా.ఎం. శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు,

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రామగిరి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాంనగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన అన్నమల్ల విజయ్ కుమార్ కూతురు పెళ్లి విషయం మరియు వారి ఆర్థిక పరిస్థితి రత్నపుర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ దృష్టికి తీసుకురాగా సభ్యుల సహకారంతో పున్నం మధుకర్ , పల్లె ప్రతిమ పీవీరావు ,వెంకటేశ్వర్లు , లక్ష్మీనారాయణ (ఎస్ ఎస్ ఓ), గంట వెంకటరమణ రెడ్డి , అసం తిరుపతి ,దొడ్ల శ్రీనివాస్ ,సత్యరెడ్డి రూపాయలను, బెల్లం జ్యోతి శ్రీనివాస్ నగదు తోపాటు చీర, సింగరేణి లైజార్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ మట్టెలను క్లబ్ సభ్యుల చేతుల మీదుగా పెళ్లి కూతురు అంజలికి శుక్రవారం అందజేశారు.అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మరియు డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విజయ కుమార్ కుటుంబ పరిస్థితిని లయన్స్ క్లబ్ దృష్టికి రాగానే సభ్యులతో చర్చించగా అందరూ సానుకూలంగా స్పందించి వారికి తోచినంత సహాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు సాయం చేయడం లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ పీవీ రావు,శ్రీధర్, ఉడత ఓదెలు, సతీష్,ప్రదీప్, ఎరబోయిన గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి&జి మానవ హక్కుల జిల్లా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**అవినీతి నిరోధక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ షేక్ జమీల్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.మెంబర్లకు గుర్తింపు కార్డులు ఐడి కార్డ్స్ అందించిన అనంతరం కన్వీనర్ షేక్ జమీల్ హుస్సేన్ మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలాలలో మెంబర్షిప్ తీసుకోవడం జరుగుతుందని త్వరలో జిల్లా వ్యాప్తంగా మండలాల పరిధిగా కమిటీలు వేసి వారికి బాధ్యతలను అప్పగించడం జరుగుతుందని, అలాగే జిల్లా వ్యాప్తంగా మహిళా విభాగానికి సంబంధించి కూడా మెంబర్స్ లను తీసుకొని మహిళలకు బాధ్యతలను అప్పగించడం జరుగుతుందని, పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి మండలాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారికి ఏ సమస్యలు ఉన్న సంస్థ ద్వారా వారికి న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్తామని వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి మానవ హక్కులు మరియు అవినీతి నిరోధక సంఘం తరపున వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జాహేద్ బేగ్, బాపు, మహమ్మద్ అఫ్జల్ ఖాన్, షేక్ జలీల్ తాజ్ హుస్సేన్, షేక్ తాజుద్దీన్ బాబా, కాపుర బోయిన సతీష్ లకు సంస్థ యొక్క గుర్తింపు కార్డులు అందజేశారు. జిల్లాలో ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే వారు తమ ఫోన్ నెంబర్ 9177775786 కు సంప్రదించవచ్చునని తెలిపారు.

# సమర్ధవంతుడినే ఎమ్మెల్సీగా గెలిపించండి

### బిఎస్‌పి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**పదవిని అలంకార ప్రాయం కాకుండా దానికి న్యాయం చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ స్పష్టం చేశారు. పట్టభద్రులు, నిరుద్యోగులు, విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు మహిళా సాధికారతే లక్ష్యంగా ఎమ్మెల్సీగా బరిలో నిలిచినట్లు పేర్కొన్నారు. బహుజనులందరి మేలు కోరే బహుజన సమాజ్ పార్టీ నుంచి బిఫామ్‌తో నామినేషన్ వేసినట్లు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 2008 నుంచే అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. పట్టభద్రులు, నిరుద్యోగులకు సమస్యలను నిర్మాణాత్మకంగా పరిష్కరించే బృహత్తర లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో నిష్ణాతులైన వారిని ఎన్నుకోవాలనే రాజ్యాంగంలోని 169 ఆర్టికల్ ప్రకారం పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తిగా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. పట్టభద్రుల తరపున వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అవకాశమివ్వాలని కోరారు. ప్రభుత్వాలు మారి నాలుగు సార్లు ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగినప్పటికీ ఏ ఒక్కరూ పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నా ప్రభుత్వాలు వారికి ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఉద్యోగల కల్పన, భర్తీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ నిరుద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. విద్యావ్యవస్థను వ్యాపారంగా చేసుకుని విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన వారు ఇప్పుడు నీతి సూత్రాలు వల్లించడం సిగ్గుచేటన్నారు. విద్యావేత్తగా విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తించి ఆలోచించాలని కోరారు. డబ్బు సంచులు, నోట్ల కట్టలు పక్కన పెట్టి నిజం, మానవత్వం, వ్యక్తిత్వంతో పాటు సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమర్ధవంతుడినైన తనను ఆశీర్వదించి ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బరిలో ఉన్న కార్పోరేట్ శక్తులు విద్యా వ్యవస్థను నాశనం చేసే వారు తప్ప ప్రయోజనం చేకూర్చే వారు కాదన్నారు. వారు ఎన్నడూ నిరుద్యోగులు, పట్టభద్రులు,ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న బహుజన ఉద్యమంలో బిఎస్‌పి అధినేత మాయావతి ఆశీస్సులతో బిసి సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్తగా సంపూర్ణ అవగాహన కలిగిన ప్రసన్న హరికృష్ణను పట్టభద్రుల ఎమ్మెల్సీగా బరిలో నిలపడం జరిగిందని, మరో బిఎస్‌పి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటరావి సాయన్న లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బహుజనవాదాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటరావి సాయన్న, బిఎస్‌పి రాష్ట్ర కోఆర్డినేటర్ నిశాని రాంచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఎలగందుల వెంకన్న, మాతంగి అశోక్ పాల్గొన్నారు.

# మాల కులాలను అణిచివేసేందుకే వర్గీకరణ రిపోర్ట్...



**ప్రజాపక్షం/మంథని :**మాల, మాల అనుబంధ కులాలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణిచివేసేందుకే వర్గీకరణ రిపోర్ట్ తీసుకువచ్చారని మాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 14ను సోషల్ జస్టిస్ బ్లాకే డేగా ప్రకటిస్తూ శుక్రవారం మాలల ఆధ్వర్యంలో మంథని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 04న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పూర్తిగా తప్పుల తడకగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు సూచనలు పట్టించుకోకుండా జన కుల గణన, ఎంపరికల్ డాటా శాస్త్రీయత లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ రిపోర్ట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాల, మాల అనుబంద కులాలపై తమవైఖరి మార్చుకుని శాశ్వత పరిష్కరం కోసం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం తీసుకువచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పోరాటం సాగించాలని, లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి సిద్దం అవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక గౌరవ సలహాదారు కొవ్వూరి రాజలింగు, మండల ఉపాధ్యక్షుడు బండారి సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అప్పాల పోచమల్లయ్య, నియోజకవర్గ ఇంచార్జీ కొవ్వూరి వేణుప్రసాద్, బడికెల స్వామితో పాటు నాయకులు పాల్గొన్నారు.

## అవయవాలు దానం...

**ప్రజాపక్షం/వెల్గటూర్:**ఎండపెల్లి మండలం గోడిశెలపేట యువ రైతు ముస్కు రాజేంధర్‌రెడ్డి(35) గత గురువారం ఈనెల 2వ తేదిన ఉదయం 9 గంటల సమయంలో తల తిరిగి అపస్మారక స్థితిలోకి వెల్లగా వెంటనే వారి బంధువులు ఆయన్ని కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా సిటీ స్కాన్ రిపోర్ట్ బ్రెయిన్ స్ట్రొక్ అని వైద్యులు తెలుపగా, వెంటనే ఆపరేషన్ చేశారు. కానీ 10వ తేదిన సాయంత్రం తదుపరి వైద్య సేవల నిమిత్తం యశోద సోమజిగూడ హాస్పిటల్‌కి తీసుకువెళ్లడం జరిగింది. అక్కడి వైద్యులు ప్రాణం నిలబెట్టడానికి అన్ని రకాల వైద్య సేవలు అందించి చివరికి 13వ తేదిన బ్రెయిన్ డెడ్ అయినట్లు వీరి బంధువులకు తెలిపారు. డాక్టర్ల కోరిక మేరకు రాజేంధర్‌రెడ్డి అవయవాలను దానమియ్యమని కోరగా వీరి కుటుంబ సభ్యులు ముస్కు సంజన, అతని తల్లి బుధవ్వ , వీరి అన్నలు మహేంధర్‌రెడ్డి, దేవేంధర్‌రెడ్డి నలుగురు ప్రాణాలు నిలబెట్టు కొరకు అవయవ దానానికి ఒప్పుకోవడం జరిగింది. మృత్యువుతో 8 రోజులు పోరాడిన రాజేంధర్‌కి స్వర్గలోక ప్రాప్తి కలగాలి.

## ఎల్‌వోసి మంజూరు చేసిన ఎంఎల్ఎ సంజయ్‌కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణంలోని 14 వ వార్డుకు చెందిన సుద్దాల సతీష్ అనారోగ్యానికి గురయ్యాడు. శస్త్రచికిత్స చేసుకునే ఆర్థిక స్థోమతలేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని జగిత్యాల ఎంఎల్ఎ డా.సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా, దీనికి స్పందించిన ఎంఎల్ఎ , ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1లక్ష విలువైన ఎల్‌వోసి మంజూర్ చేసి జగిత్యాల ఎంఎల్ఎ కార్యాలయంలో ఎల్‌వోసిని సతీష్‌కు అందజేశారు.

## వన మహోత్సవానికి వెల్లిన నరసింహస్వామి

**ప్రజాపక్షం/బీర్‌పూర్:**జగిత్యాల జిల్లా బీర్‌పూర్ బ్రహ్మోత్సవాలలో భాగంగా లక్ష్మీ నరసింహస్వామి వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా లక్ష్మీ నరసింహస్వామి గురువారం రోజున వేటకు వెళ్లి రాక్షసులను సంహరించి , అలాగే కోయజాతికి చెందిన చెంచు లక్ష్మీ వివాహమడి, అలసిపోగా సరదాగా ఆదిలక్ష్మీ ని చెంచులక్ష్మీ తీసుకొని వనమహోత్సవానికి బయలుదేరారు. స్వామివారికి ఫారెస్టు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వద్దిపర్తి పెద్ద సంతోష్‌చార్యులు, చిన్న సంతోష్‌చార్యులు, మధుకుమార్‌చార్యులు, హేమంత్‌చార్యులు, అటవీశాఖ అధికారులు భక్తులు పాల్గొన్నారు

## వేడుకలకు హాజరైన సుజిత్ రావు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :**మండలంలోని కొత్త దామరాజుపల్లితోపాటు పలు గ్రామాలలో శుక్రవారం జరిగిన వేడుకలకు టిపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు హజరయ్యారు. కొత్త దామరాజు పల్లి గ్రామానికి చెందిన బద్దం శేఖర్ రెడ్డి కూతురి నూతన వస్త్రలంకరణ కార్యక్రమానికి హజరై ఆశీర్వదించారు. ఆయన వెంట రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, ప్రతాప్ రెడ్డి, మహేష్, జగన్, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్, మారుతి తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది .లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో ,రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో లయన్ రాజేశ్వర రావు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 100 మంది వందమంది వచ్చేసి తమ పేరును నమోదు చేసుకొని బిపి, షుగర్ , కంటికి పరీక్షలు ,చేయించుకున్న అనంతరం 28 మందిని కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు .28 మందిని కంటి ఆపరేషన్ కోసం రేగుర్తి కంటి ఆసుపత్రికి రేకుర్తి బస్సు ద్వారా పంపనున్నట్లు వివరించారు .ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వైస్ ప్రెసిడెంట్ లయన్ బొమ్మన కుమార్ ,కార్యదర్శి సాయిని నరహరి ,రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** :మండలంలో బిజెపి మండలద్యక్షులు తిరుపతిరెడ్డి అద్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి శుక్రవారం నిర్వహించారు.కరీంనగర్,అదిలాబాద్,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎన్నికల సమావేశంలో బీజేపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి,టీచర్స్ అభ్యర్థి కొమురయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మొదటి ప్రధాన్యతగా ఉన్న ఇద్దరిని పట్టభద్రులను ఓటు అభ్యర్థించాలని కోరారు,కార్యక్రమంలో జీజేపి నాయకులు వెంట ఉన్నారు.

## పిఏసిఎస్ పాలక వర్గానికి సన్మానం...



**ప్రజాపక్షం/మంథని:**ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ పాలకవర్గాల పదవీ కాలం ముగుస్తున్న క్రమంలో సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మంథని పట్టణంలోని మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలతో సత్కరించారు. అలాగే పాలకవర్గ సభ్యులు శ్రీనుబాబుకు మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాలకవర్గ సభ్యులు రైతులకు తమ వంతు సహకారం అందించాలని, పదవీకాలంలో రైతులకు అండగా నిలిచిన పాలక వర్గ సభ్యులకు ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు కుడుదుల వెంకన్న, ఆరెల్లి కిరణ్, శ్రీనివాస్‌తో పాటు పిఏసిఎస్ పాలక వర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ...



**ప్రజాపక్షం/మంథని:**మంథని మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు, యువ నాయకులు శ్రీనుబాబు పరామర్శించారు. మంథనికి చెందిన మాజీ ఉప సర్పంచ్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అలాగే బోయిన్‌పేటకు చెందిన హర్షవర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మంథని శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** విద్యార్థులందరూ ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేలా నిత్యం సాధన చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్, స్టోర్ రూములోని బియ్యం, ఇతర ఆహార పదార్థాలను సిద్దం చేసే సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి నుండి 12వ తరగతి వరకుప్రతి తరగతి గదిలోనికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎందరూ విద్యార్థులు ఉన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్‌పరీక్షల్లో విద్యార్థులు 10 జిపిఏ సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మ, టీచర్లు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కార్మికులు తిప్పికొట్టాలి

### మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక ముకుంద లాల్ మిశ్రా భవన్(సిఐటియు) జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంధర్భగా ముకుందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల వేతనాల నుంచి ఈఎస్ఐ కట్ చేస్తున్న కార్మికులకు మాత్రం వైద్య సాయం అందడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం చొరవచూపాలన్నారు. కార్మికులకు లేబర్ కోడ్లు చేసి నష్టం చేకూర్చారన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు వేతనాలు పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. చాలీచాలని వేతనాలతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, తెలంగాణలో కార్మికుల బతుకులు పేనం పై నుంచి పొయ్యిలో పడ్డట్టు ఉందన్నారు. వయస్సు పై బడ్డ కార్మికుల విషయంలో గతంలో ఉన్న ఆనవాయితీ కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో ఈ మద్యనే ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసిందని, పెండింగ్‌లో ఉన్న ఏరియస్, జీతాలు, పిఏఫ్, ఈఎస్ఐ ఇతర వాటికి ఖర్చు చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే సమావేశంలో భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు అంజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నర్సింహులు, గుర్రం అశోక్, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, యూనియర్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, శ్రావణ్, ఉప్పలయ్య, రాజనర్సు, ముక్కెర బుజ్జమ్మ, వెంకటస్వామి, యాదమ్మ, భారతమ్మ, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహాల ప్రత్యేక రక్షణచట్టం చేయాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణకు తెలంగాణ అసెంబ్లీ తీర్మాణం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ డిమాండ్ చేశారు. మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ ఆద్వర్యంలో కులాంతర వివాహాల జంటలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సంధర్బంగా తిప్పారపు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాజస్థాన్ అసెంబ్లీ ప్రత్యేక రక్షణ చట్టం కోసం తీర్మాణం చేసిందని గుర్తు చేశారు. రాజ్యాంగమే కుల నిర్మూలనకు తన లక్ష్యంగా ప్రకటించుకుంటే దానిని అమలు జరిపే పాలకులు మాత్రం వాటి ప్రోత్సాహం పట్ల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారని అన్నారు. కులాంతర వివాహాల ప్రోత్సాహం కేవలం షెడ్యూల్డు కులాల అభివృద్ది శాఖ మాత్రమే జీవో నెంబర్ 12 ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇస్తుందని, బిసి, మైనార్టీ, ట్రైబల్ డిపార్టుమెంట్లు ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఒక శాతం ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కులాంతర వివాహాల్లో తారతమ్యాలు లేకుండా తాను పుట్టిన కులం కాకుండా వేరే కులంలో వివాహం చేసుకున్న జంటలందరికీ 10 లక్షల రూపాయలు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు రోజురోజుకూ రెట్టింపు అవుతున్నాయని, సగటున ప్రతిరోజు ఐదు దాడులు జరుగుతున్నాయన్నారు. ఫలితంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం దళితులపై దాడుల్లో ఆరవ స్థానంలో ఉందన్నారు. అట్రాసిటీ చట్టం చిత్తశుద్ధితో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు , జిల్లా సహాయ కార్యదర్శి , జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మానియేల్, అక్షిత్, ప్రశాంత్, కులాంతర వివాహం చేసుకున్న జంటలు తదితరులున్నారు.

# మాజీ కార్పొరేటర్ బండారి వేణుతో ప్రాణహాని

**ప్రజాపక్షం/కరీంనగర్** :ఇరువురి వ్యాపార లావాదేవీల విషయం కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ గురువారం మాజీ కార్పొరేటర్ బండారి వేణు తన అనుచరులతో తన ఇంటిపై దాడి చేశాడని కరీంనగర్ మున్సిపల్ కాంట్రాక్టర్ ఆవుల మధుకర్ ఆరోపించారు. ఈ మేరకు మాజీ కార్పొరేటర్ బండారి వేణుతో పాటు తన అనుచరులపై దాడి జరిగిన ఆధారాలతో కరీంనగర్ త్రీ టౌన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాడి చేసిన వారిపై చట్టప్రకారంగా చర్యలు తీసుకుంటూ బండారి వేణుతో ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించి దాడులు పునరావృతం కాకుండా న్యాయం చేయాలని వేడుకున్నట్లు తెలిపారు. ఇంట్లోకి చొరబడి ఆడవారిని, పిల్లలను చూడకుండా నానా దుర్భాషలాడుతూ చంపేస్తామంటూ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. డయల్ 100తో సకాలంలో స్పందించిన పోలీసులు ఇంటి వద్దకు చేరుకుని పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ వినలేదన్నారు. అక్కడే ఉన్న తన తమ్ముడు ఆవుల సుధాకర్‌పై బండారి వేణు ప్రధాన అనుచరుడు నందబోయిన రాకేష్ (బిట్టు) దాడి చేశాడని, కళ్లజోడు పగిలిపోగా గాయాలయ్యాయని వాపోయారు. పోలీసుల ఆదేశాల మేరకు ఆవుల సుధాకర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్తుండగా బండి లాక్కున్న రాకేష్ మరోసారి దాడి చేశాడన్నారు. పోలీసులు తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

# సరైన పత్రాలు చూపెట్టి వాహనాలు తీసుకెళ్లండి

### ఎస్పి అఖిల్ మహజన్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి** : జిల్లాలోనిఅన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు సందర్భాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, వివిధ సంధర్భాలలో సీజ్ చేసిన 64 వాహన యజమానులు 6 నెలల లోపు సరైన పత్రాలు చూపెట్టి అట్టి వాహనాలను తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో వాహన యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు, గుర్తు తెలియని 64( ఆటోలు 06, కార్లు 03, ద్విచక్రవాహనాలు 55) వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు తరలించామని, అట్టి వాహనాల యజమానులు ఆరు నెలల వ్యవధిలో సరైన ధృవ పత్రాలు చూపించి తిరిగి తీసుకోవచ్చని, ఒక వేళ వాహన యజమానులు అందుబాటులో లేని ఎడల వారి కుటుంబ సభ్యులు పత్రాలు చూపించి తీసుకెళ్లవచ్చని సూచించారు. తీసుకెళ్లని వాహనాలను ప్రభుత్వ నిబంధనలను అనుసరించి 6 నెలల తరువాత వాహనాలను వేలం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# వరుస చోరీలకు పాల్పడుతున్న కాపర్ వైర్ దొంగల అరెస్ట్

**ప్రజాపక్షం/రామగిరి:**రామగిరి మండలంలోని బేగంపేట్, ఆదివారం పేట, సుందిళ్ల, ముస్త్యాల, మంథని మండలం, అంతర్గాం మండలంలో గత కొద్దిరోజులుగా ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దొంగలను అరెస్టు చేసినట్లు రామగిరి ఎస్సై చంద్రకుమార్ శుక్రవారం తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మోటం దేవేందర్, మోటం అజయ్, రాంబాబు, సజ్జ శిరీష, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన ఇప్ప గంగాధర్, పరతం రాములు లు ఒక ముఠాగా ఏర్పడి ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాపర్ వైర్ దొంగలించి అమ్మడం మొదలుపెట్టారు. సుమారు తొమ్మిది ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైర్ చోరీకి గురైందని,వీరి వద్ద నుండి 35 కిలోల కాపర్ వైర్, రెండు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

# న్యాయాన్ని పరిరక్షించే వారిపై దాడులు సమాజానికి చేటు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదులపై, న్యాయమూర్తుల దాడులు జరగడం బాధాకరమని, ఈ దాడులు న్యాయ వ్యవస్థపైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంత మంది ప్రవర్తిస్తున్నారని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి వాపోయారు. ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళా న్యాయమూర్తిపై గురువారం రోజు కరణ్ సింగ్ అనే కరుడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆద్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సంధర్బంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే వాళ్లపై నిత్యం దాడులు చేయడం సమాజానికి మంచిది కాదన్నారు. సమాజంలో కేవలం న్యాయవ్యస్థపైనే నమ్మకం ఉందనే విషయాన్ని ప్రభుత్వాలు గమనించాలన్నారు. దాడులు పునరావృతమైతే న్యాయవ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంత మంది వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కె.రాజేందర్, సీనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకె దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్‌తో పాటు పెంచాల ప్రభాకర్ రావు, సిరికొండ శ్రీధర్‌రావు, బలరాం, సంపత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్‌చేసి చంపుతామని బెదిరింపు

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూరు గ్రామానికి చెందిన ఎం.డి మజీద్ ను ఈనెల 12 న బుధవారం రోజున రాత్రి 8 గంటలకు చందోలి గ్రామానికి చెందిన కటారి వంశీ,అశ్విన్ రావు,గుల్లకోట సత్యం,దావు తిరుపతి అను వారు మజీద్ కి ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లు తిట్టినారని , అదేవిధంగా చిల్వకోడూరు ఎక్స్ రోడ్ వద్దకు వచ్చి బూతులు తిడుతూ ఎప్పటికైనా చంపుతామని బెదిరించినారని మజీద్ పోలీస్ స్టేషలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోరుపల్లి గ్రా మంలో నివాసం ఉంటున్న ఎనుగూరి మల్లమ్మకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు శుక్రవారం షార్ట్ సర్క్యూట్ జరిగి పూర్తిగా దగ్ధం అయ్యింది. మధ్యాహ్నం మల్లమ్మ గుడిసెలో అన్నంతినే సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మల్లమ్మ అరుపులు, కేకలు పెట్టడంతో పక్కనే నివాసముండే ఆమె కుమారుడు అక్కడికి చేరుకొని మంటల్లో చిక్కుకున్న తల్లిని బయటకు తీసుకు వచ్చాడు. అప్పటికే మంటలు వ్యాప్తి చెందడంతో పూరి గుడిసె పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో అర తులం బంగారం, పట్ట గొలుసులు, రెండు క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులు, బట్టలు పూర్తిగా దగ్ధం అయ్యాయని బాధితురాలు మల్లమ్మకు రోధిస్తూ వాపోయింది. అంతేగాకుండా పక్కనే గడ్డి వాముతోపాటు ఆమె కుమారు ఇంటికి ఉన్న విద్యుత్ తీగలు పూర్తి కాలిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని మల్లమ్మ కోరింది.

## కుక్కలబెడద నుండి రక్షించాలని వినతి



ప్రజాపక్షం/రామగిరి : కుక్కల బెడద నుండి రక్షించాలని కోరుతూ రామగిరి మండలం ముస్త్యాల గ్రామస్తులు శుక్రవారం ఎంపిడిఒ శైలజారాణి కి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన పిట్టల శంకర్, తోగరి మంగ అని ఇద్దరు వ్యక్తులను కుక్కలు కలవడంతో వారిని 108 లో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అలాగే గ్రామానికి చెందిన కంది శ్రీనివాస్ అనే రైతు మూడు గేదలు పిట్టల కుమార్, కొండ్రా నరేష్, బెల్లంకొండ సత్తయ్య వీరికి చెందిన దూడల పై దాడి చేసి గాయపరిచాయని,అలాగే గ్రామంలో దాదాపు 20 కోళ్ల వరకు దాడి చేసి చంపేశాయని కుక్కల బెడద వల్ల బయటికి వెళ్లాలంటే పిల్లల నుండి పెద్దల వరకు జంగుతున్నారని,ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల భారీ నుండి రక్షించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సుంకరి మహేష్, పెనుగొండ శేఖర్, బేర సురేష్ తదితరులున్నారు.

## ఉద్యోగులకు ,పెన్షనర్లకు నిమ్స్‌లో
# ఉచిత ఔట్ పేషంట్ సేవలు ఇలా..!

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :ప్రభుత్వ ఉద్యోగులకు ,పెన్షనర్లకు నిమ్స్ హైదరాబాద్ లో అవుట్ పేషంట్ చికిత్సలు,పరీక్షలు కూడ ఉచితంగానే చూస్తున్నారని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు.ఉద్యోగులు,పెన్షనర్లు చేయవలసింది మన హెల్త్ కార్డ్ జిరాక్సు తీసుకొని ఈ హెచ్ఎస్‌కౌంటర్ వద్దకు వెళ్ళి నేమ్ ఎంట్రీ చేసుకుని ఓపి కార్డు తీసుకోవాలి.ఐతే నిమ్స్ లో మూడు బ్లాక్స్ ( బిల్డింగ్స్ ) ఉన్నాయి . మీరు ఏ బ్లాక్ కు వెలితే ఆ బ్లాక్ లోనే ఓపి కార్డు తీసుకోవచ్చు.ఫస్ట్ బ్లాక్ లో ఉండే డిపార్టమెంట్స్ దేర్మాటాలజీ,ఎండో క్రినాలజీ,జెనెరల్ మెడిసిన్,గయినకాలజీ,హేమ టాలజీ, మెడికల్ అంకాలజీ,నెఫ్రోలజీ,ఆర్థోపెడిక్స్,ప్లాస్టిక్ సర్జరీ, రేడియేషన్,డిపార్ట్మెంట్స్ ఉంటాయి.మిలీనియం బ్లాక్ లో దడండే డిపార్ట్ మెంట్స్ Rheumatology ,రెహుమాటలజీ,న్యూరాలజీ,ఎపిలెప్సీ క్లినిక్,న్యూరో సర్జరీ, డిపార్ట్మెంట్స్ ఉంటాయి.స్పెషల్ బ్లాక్ దీనిలో ఉండే డిపార్ట మేంట్స్:కార్డియాలజీ,కార్డియో తెరాసిక్ సర్జరీ,చెస్ట్ క్లినిక్, యూరోలజీ, వాస్క్యులర్ సర్జరీ, జెనెటిక్స్,సర్జికల్ అంకాలజీ,సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ,మెడికల్ జీ.ఈ.డిపార్ట్మెంట్స్ ఉంటాయి.

మీరు ఏ బ్లాక్కు వెళ్ళాలనుకున్న ఆ బ్లాకుకు వెళ్ళి ఈ.హెచ్.ఎస్.కౌంటర్ లో లో పేరు ఎంట్రీ చేసుకొని డాక్టర్స్ ను కలిసి , డాక్టర్స్ రాసిన టెస్టులను మళ్ళీ అదే బిల్డింగ్ లో ఈ.హెచ్.ఎస్.కౌంటర్కు వచ్చి బిల్ చేయించుకొని పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చు . మెడిసిన్స్ ఉచితంగా కావాలంటే మాత్రం ఖ్యరతబాద్ వెల్ నెస్ సెంటర్ కు వెళ్ళి తీసుకోవచ్చని,.వనస్థలిపురం వెల్ నెస్ సెంటర్లో సైతం మందులు ఉచితంగా తీసుకోవచ్చని ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల,అధికారుల,పెన్షనర్ల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

## దేశకోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులు

ప్రజాపక్షం/రామగిరి :రామగిరి మండలం సెంటనరీ కాలనీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14న జమ్ముకశ్మీర్ లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 40 మంది సిఆర్ పిఎఫ్ వీరజవాన్లకు శుక్రవారం ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన "తెలంగాణ చిన్నమ్మ" కేంద్ర మాజీ మంత్రి, శ్రీమతి సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా వారికి వినమ్ర నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు స్వర్గ ప్రాప్తి కలగాలని వాళ్ళ కుటుంబాలు మనోధైర్యంతో ఉండాలని మరియు దేశ ప్రజలను భయాందోళనకు గురిచేయడానికి ఉగ్రవాదులు ఈ దాడిని చేశారని ,కానీ దేశంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అనతి కాలంలోనే ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఇప్పుడు ఈ దేశాన్ని ముట్టుకోవాలంటేనే ఉగ్రవాదులకు దడ పుడుతుందని బంగ్లాదేశ్, పాకిస్తాన్ కావాలని భారతదేశం మీద ఎన్నో కుట్రలు చేస్తున్నాయి.

కానీ దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఉన్నంతకాలం వారి ఆటలు కొనసాగవని దేశం కోసం పని చేసే నాయకులు ఉన్నంత సేపు ఉగ్రవాదుల ఆటలు చెల్లవని అన్నారు, మొన్న జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ రాష్ట్రాన్ని కైవసం చేసుకున్న బీజేపీ మళ్లీ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, గుజ్జుల రవీందర్ రెడ్డి, ముత్యాల రాకేష్, ముత్యాల ప్రభాకర్, హరీష్, ఉప్పు చారి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరిస్తున్న మోడీ సర్కార్

ప్రజాపక్షం/రామగిరి :దేశంలో కార్మికులు పోరాడి సంపాదించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ హరిస్తుందని ఎఐఎఫ్ టీయూ రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తూరి సదానందంలు ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఈ నెల 23న గోదావరిఖనిలో నిర్వహించే ఏఐఎఫ్ టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరిగిపోతున్న కార్పొరేటీకరణ వల్ల కార్మికులను కార్మికులుగా గుర్తించలేని అస్తిత్వ సమస్య సృష్టించిందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్లుగా కుదించిందన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వ్యవస్థల వల్ల శ్రమ దోపిడి తీవ్రం చేసిందన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు, హక్కులురిటైర్మెంట్ బెనిఫిట్స్ లేని వేతన బానిస వ్యవస్థను తయారు చేసిందన్నారు. కులం, మతం పేర ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ మనిషికి మనిషికి మధ్య అంతరాలను పెంచుతుందన్నారు. ఖనిజ సంపదను అంబాని, ఆదానిలకుకట్టబెట్టడానికి కేంద్ర మంత్రి అమిత్‌ఱ ఆదివాసీలపైకి పోలీసు బలగాలను, ప్రైవేట్



సైన్యాన్ని ఉసిగొల్పి నరమేదం సాగిస్తున్నారన్నారు. ప్రజల మౌళిక సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. అప్రజాస్వామిక పద్ధతుల్లో కార్పొరేట్ సంస్థలకు రాష్ట్రంలోని భూములను కారుచౌకగా దారదత్తం చేస్తున్నారని ఆరోపించారు. నేడు దేశంలో రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమన్నారు. గోదావరి ఖనిలో నిర్వహించే రాష్ట్ర కౌన్సిల్ సభను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. రత్నకుమారి, హమాలీ కార్మికులు కొలిపాక శంకర్, సాయికుమార్, రాజయ్య, చంద్రయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికులకు రక్షణ కవచం 'కాటమయ్య కిట్టు'

ప్రజా పక్షం/ముత్తారం : తాటి చెట్టు ఎక్కి కల్లు గీసే గౌడ కల్లుగీత కార్మికులకు రక్షణ కవచం కాటమయ్య రక్షణ కిట్టు అని మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ అన్నారు. మంథని ఎక్సైజ్, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ముత్తారం మండలంలోని అడవి శ్రీ రాంపూర్ గ్రామంలో గల ఎల్లమ్మ గుడి వద్ద అడవి శ్రీరాంపూర్, ఓడేడు గ్రామాల గౌడ కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్టుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లు గీసేందుకు తాటి చెట్టుపైకి గౌడ కల్లు గీత కార్మికులు ఎక్కిన సమయంలో దురదృష్ట వశాత్తు కిందపడి శాశ్వత అంగవైకల్యం, మరణించడం లాంటి ప్రమాదాలు జరగకుండా కాటమయ్య రక్షణ కిట్ ఉపయోగించే విధానం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై సాయి కుమార్ మాట్లాడుతూ కల్లు గీసే గౌడ కల్లు



గీత కార్మికులు కాటమయ్య రక్షణ కిటిపై అవగాహన పెంచుకోవాలని, తద్వారా తాటి చెట్టుపైకి ఎక్కి కల్లు గీసే సమయంలో జరిగే ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది రఘురాం,రాజ కుమార్, శ్రీనివాస్, ట్రైనర్స్ తో పాటు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై దాడికి నిరసనగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తి పైన కరణ్ సింగ్ అనే దోషి భౌతికంగా దాడికి నిరసనగా పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున విధులు బహిష్కరించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ దేశంలో నానాటికి న్యాయవాదులపై, న్యాయమూర్తులపై దాడులు పెరిగిపోవడం చాలా బాధాకరమని, ప్రభుత్వాలు వెంటనే స్పందించి కఠిన చట్టాలు తీసుకువచ్చి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కే శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఏ పని కుమార్, సీనియర్ న్యాయవాదులు వి తిరుపతి రావు, దాసరి రమణారెడ్డి, ఎస్ సత్తయ్య, సందె మొగిలి, ఠాకూర్ హనుమాన్ సింగ్, మహమ్మద్ ఇమ్రాన్, కే సురేందర్ గౌడ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

ప్రజాపక్షం/గొల్లపల్లి : అతిగా మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష విధింస్తూ న్యాయమూర్తి కరుణాకర్ తీర్పు చెప్పినట్లు గొల్లపల్లి ఎస్ఐ తెలిపారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల స్థానిక ఎస్ ఐ చిర్ర సతీష్ తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని చిల్వా కోడూరు గ్రామ శివారులో 2024 డిసెంబర్ 28 సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తుండగా మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన ఆకుల తిరుపతి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడగా అతనికి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 550 మి జీ/120 మిలీ రీడింగ్ రావడంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేశారు .డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో శుక్రవారం జిల్లా కోర్టులో హాజరు పరచగా కరుణాకర్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నాలుగు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఎవరైనామద్యం తాగి వాహనాన్ని నడిపినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తెలిపా రు.

## అక్రమ ఇసుకరవాణా నియంత్రణకు చెక్ పోస్ట్ ఏర్పాటు

ప్రజాపక్షం/రామగిరి :పెద్దపల్లి జిల్లా కలెక్టర్, కోయ శ్రీహర్ష ఆదేశాలు మేరకు అక్రమ ఇసుక రవాణాను నియంత్రించడము కొరకు చెక్ పోస్ట్ఏర్పాటు చేయడం జరిగిందని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. శుక్రవారం రామగిరి మండలము కల్వచర్ల ప్రధాన రహదారి వద్ద రెవెన్యూ, పోలీస్, మైనింగ్ సిబ్బంది సంయుక్తంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయగాఇట్టి చెక్ పోస్ట్ ను మంథని ఆర్డీవో కే. సురేష్, తనికి చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమములో తాసిల్దార్ పి. సుమన్, పి. చంద్ర కుమార్, సీనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కే. మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాహసీల్దార్‌ను సన్మానించిన గ్రామస్తులు



ప్రజాపక్షం/రామగిరి :రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్,మండల బిజెపి అధ్యక్షులు కొండ లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రావు ప్రశాంత్ మాజీ వార్డు సభ్యులు కొప్పూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణ మూర్తి,కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సొగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,బెజ్జల చిన్న రమేష్,కొప్పూరి బక్కయ్య, పాల్గొన్నారు.

## మేధావులు సరైన నిర్ణయం తీసుకోవాలి



ప్రజాపక్షం/నెన్నెల: రాబోయే పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రులు సరైన నిర్ణయం తీసుకోవాలని బిజెపి ఎస్‌సి మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎరుకుల సర్సింగ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌సి ఎన్నికలపై ఏర్పాటు చేసిన వర్క్ షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని కార్యకర్తలంతా వారి పరిధిలోని పట్టభద్రులను కలిసి అభ్యర్థి గెలుపుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగలి శేఖర్, మాజీ అధ్యక్షుడు శైలేందర్, కౌన్సిలర్ మెంబర్ కోట వంశీ, ఉపాధ్యాక్షుడు గడ్డం శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ సమావేశం

ప్రజాపక్షం/శ్రీరాంపూర్: మంచిర్యాల నియోజకవర్గ సిపిఐ జనరల్ బాడీ సమావేశం ఏరియాలోని నరసయ్య భవన్‌లో ఈనెల 16వ తేదీన నిర్వహించబడునని నస్పూర్ మండల సహాయ కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏరియా కమిటి కార్యదర్శి భాకం శంకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు నర్సింగరావు, హరీష్, రాజేందర్, మహేష్ సాయి, భాస్కర్, తిరుపతి, రాజమల్లు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో 20న చలో హైదరాబాద్

ప్రజాపక్షం/శ్రీరాంపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సెక్రటేరియట్ సభ్యుడు డి బ్రహ్మానందం డిమాండ్ చేశారు. శుక్రవారం పథకాల అమలుకై ఈనెల 20న యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు ఇచ్చిందని, అధికారంలోకి రాగానే వందరోజులలో అమలు చేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి కళ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి కార్యకర్తలు వెంకన్న, అప్పారావు, శంకర్, సుధాకర్, సురేష్, రాంబాబు, రాజేష్,రాము, సతీష్, మల్లేశ్వరి, శిరీష,సత్యక్క, శారద, కవిత పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థి ఎంపిక




ప్రజాపక్షం/తాండూర్: తాండూర్ మండలంలోని తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో ఎనిమిదవ తరగతి అభ్యసిస్తున్న ఎండి మక్సూద్ అనే విద్యార్థి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గం శ్రీనివాస్ తెలిపారు. నవంబర్ 2024 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ ఎంపిక పరీక్షలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ స్కాలర్ షిప్‌నకు ఎంపిక కావడం జరిగిందని దీంతో విద్యార్థికి ప్రతీ సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున ఈ సంవత్సరం 8వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ విద్య పూర్తయ్యే వరకు నాలుగు సంవత్సరాలలో మొత్తం 48 వేల రూపాయల స్కాలర్‌షిప్ విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో ప్రభుత్వం నేరుగా సమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ ప్రత్యేక బహుమతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజీమొద్దీన్, రామన్న, భరత్ జ్యోతి, సత్యనారాయణ, అశోక్, వెంకటస్వామి, కృష్ణ రమేష్, సత్యవతి, రాజ్యలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి..




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీరియింబర్స్ మెంట్ లను విడుదల చేయాలని,రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించాలని అలాగే వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ,శుక్రవారం రోజు నిర్మల్ ప్రెస్ క్లబ్ లో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర కోశాధికారి వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై నిర్లక్ష్యం మానుకోవాలని,రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం చాలా సిగ్గుచేటని,ఈ ప్రభుత్వానికి విద్య వ్యవస్థ మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు.విద్యాశాఖ మంత్రి లేనందున విద్యా వ్యవస్థలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని,అన్ని శాఖలకు మంత్రులను కేటాయించిన సీఎం విద్యాశాఖ విషయంలో ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారో చెప్పాలని కోరారు.అదేవిధంగా త్వరలో జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.గత మూడు సంవత్సరాలుగా ఫీ రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లు పెండింగ్లో ఉండడం వలన విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో నిర్వహణ చాలా కష్టంగా మారిందని కొన్ని కళాశాలలు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పెండింగ్లో ఉన్నటు వంటి స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు పవార్ కిరణ్ కుమార్,పిడిఎస్‌యూ నాయకులు ఆవిరాజ్,విక్రమ్,సాయి,శ్రీకాంత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విలువలు తెలిపేది శిశుమందిరాలే



ప్రజాపక్షం/ఆర్మూర్: పట్టణ కేంద్రంలో శుక్రవారం టీచర్స్‌కాలనీలోగల శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల ఆరాధన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై దీపారాధనతో ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్ ముద్రకోలా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు చెప్పే మాటలు విని బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని, తల్లిదండ్రులకు సరైన గౌరవాన్ని ఇస్తు కంటికి రెప్పలా కాపాడుకోవాలని, తల్లిదండ్రుల పట్ల మంచి భావనతో, గౌరవంతో వారు అనుకునే ఆశయాన్ని నెరవేర్చే దిశగా మనం ఉండాలని తెలిపారు. సమాజంలో అనాథాశ్రమాలలో ఎంతో మంది వృద్ధులను చేర్చడం జరుగుతుందని, అలాంటి దౌర్భాగ్య స్థితి మనముందు రాకుండా తల్లిదండ్రులను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందని, శిశు మందిరాల్లో మాత్రమే తల్లిదండ్రుల యొక్క విలువల్ని తెలుపుతు పెద్దలపట్ల గౌరవ ప్రదంగా ఉండేలా మన సంప్రదాయాలను, ఆచారాలను వివరిస్తారన్నారు. అనంతరం తల్లిదండ్రులకు విద్యార్థులు పాదసేవ చేసి వారి ఆశీర్వాదాలు తీసుకొని నమస్కరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు వారి అనుభవాలను వివరించారు. చిన్నప్పటి నుండి పిల్లలకు చదువుతోపాటు విలువలను, పెద్దలపట్ల ఉండే గౌరవాన్ని, సమాజ శ్రేయస్సు ఇలాంటి విషయాలన్ని శిశు మందిరాల్లో మాత్రమే చెప్తారని, ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు ఘనంగా నిర్వహించాలని వారన్నారు. కార్యక్రమంలో మాతాజీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బట్టల పంపిణీ



ప్రజాపక్షం/ చెన్నూరు: బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌ఏ బాల్క సుమన్ పెళ్లిరోజును పురస్కరించుకొని చెన్నూరు మున్సిపాలిటి 4వ వార్డు కౌన్సిలర్ రేవెల్లి మహేష్ పట్టణంలోని ఎస్సీ వాడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, 70 ఏళ్లలో మారుమూల ప్రాంతంగానే ఉంటూ కనీస అభివృద్ధికి నోచుకోని చెన్నూరు నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులు మంజూరు చేయించి నేడు చెన్నూరును అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి రాష్ట్రమంతా చెన్నూరు వైపు తిరిగి చూసేలా చేసిన ఘనత బాల్క సుమన్‌దేనని, చెన్నూరు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి తమ కంటూ ప్రత్యేక గుర్తింపు లభించేలా చేసిన మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ పెళ్లి రోజును నిర్వహించడం సంతోషంగా భావిస్తున్నానని మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బడుగు రవి, బిఆర్ఎస్ నాయకులు తిరుపతి, సురేష్, గడిపల్లి సంతోష్,రాగం సాయి, సాధుల క్రాంతి, రేవెల్లి రాజు, భక్తుల రవి, సుద్దాల రాజేష్, రేవెల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత..

ప్రజాపక్షం/లోకేశ్వరం: లోకేశ్వరం మండలంలోని సాథ్ గాం ఎక్స్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న పెండ్ పెల్లి గ్రామ ఇసుక రవాణా ట్రాక్టర్ల ను ఏఎస్ఐ గంగాధర్ పోలీస్ సిబ్బందితో పట్టుకోవడం జరిగిందని ట్రాక్టర్ యజమాని డ్రైవర్ ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.అలాగే ఏఎస్ఐ మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ట్రాక్టర్ యజమానులకు తెలియజేశారు.

## తర్లపాడ్ ఎస్‌సి కాలనీలో తాగునీటి సంక్షోభం..

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : ఖానాపూర్ మండలం,తర్లపాడ్ ఎస్సీ కాలనీ ప్రజలకుఆ హక్కు లేకుండా పోయింది.గ్రామానికి భోర్‌వెల్ నీరు ప్రధాన వనరుగా ఉండగా,అది గత కొన్ని రోజులుగా చెడిపోయింది.అయితే ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా,పంచాయతీ సెక్రటరీ సహా ఇతర అధికారులు స్పందించడం లేరు.ఎన్ని సార్లు చెప్పిన ప్రతిసారీ రేపు చూస్తాం,అర్ధగంటలో చూస్తాం అని మోసం చేస్తున్నారు. మేం ఎక్కడికి వెళ్లాలి నీళ్ల కోసం.నాన కష్టాలు పడాల్సిన దుస్థితి అని స్థానికులు వాపోయారు. ఉష్ణోగ్రతలు పెరిగే వేళ,తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్రాగు నీరు కోసం భోర్ ఎప్పుడు బాగు చేస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. త్రాగునీటిని తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలి. సమస్యను ఆసహనంగా తీసుకున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. తర్లపాడ్ ఎస్సీ కాలనీ ప్రజలు న్యాయం కోరుతున్నారు.

## వాహనదారులు తప్పనిసరి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...

ప్రజాపక్షం/బాన్సువాడ:బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరి వాహనానికి సంబంధించిన ధృవపత్రాలతో పాటు, నెంబరు ప్లేటు సరిగా ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబందనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్ష పరిశీలన

ప్రజాపక్షం/బోథ్: బోథ్ గురుకుల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులు రాస్తున్న జవాబు పత్రాలను పరిశీలించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు గాని మాల్ ప్రాక్టీస్ గాని జరగకుండా చూడాలని ఎగ్జామినర్ కు సూచించారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ఎటువంటి భయం లేకుండా చాలా చక్కగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. ఆయన వెంట సీనియర్ లెక్చరర్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ లత ఉన్నారు. అనంతరం వాగ్దేవి కాలేజీలో ప్రాక్టికల్ పరీక్షలను పరిశీలించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి జైలు శిక్ష

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్: మద్యం తాగి వాహనాలు నడిపిన ఒకరికి జైలు శిక్ష, 12 మందికి జరిమానా విధించారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలో మద్యం తాగి వాహనం నడిపిన వాహన చోదకులకు 13 మందికి ట్రాఫిక్ ఏసిపి టి.నారాయణ ఆదేశానుసారం ట్రాఫిక్ ఎస్ఐ చంద్రమోహన్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్‌జాన్ ఎదుట హాజరుపరచగా, 12 మందికి రూ. 17 వేలు జరిమానా విధించి, నిజామాబాద్‌లోని ముదిరాజ్ వీధికి చెందిన జి.బాలకృష్ణకు రెండురోజుల జైలుశిక్ష విధించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) : సిర్పూర్ (టి) మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఇ ఇర్ఫాన్ తెలిపారు. కొత్తగా 132కెవి లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నందున మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కౌటాల ఫీడర్ ఎల్‌సి తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సిర్పూర్ మండలంలోని 33/11కెవి లోనవెల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు, కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# కాం(గ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ లను శుక్రవారం,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయం భగత్ సింగ్ భవనంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటివరకు,ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు,మంజూరు చేయాలన్నారు.రేషన్ కార్డు లేని పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు.రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని,మాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు.రైతు భరోసా పథకాన్ని 15వేల నుండి 12వేలకు కుదించి అవి కూడా ఇవ్వడంలో విఫలమవుతున్నారన్నారు.కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం తులంలో తొక్కారన్నారు.పెన్షన్లు పెంచడంలో కనీసం ఆలోచనలో కూడా లేదన్నారు.ఇవేకాక అనేక ఇతర హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి వాటి మారే దొంగలను పార్టీలో చేర్చుకోవడం మీద ఉన్న శ్రద్ధ,ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడుతూ,ఏండ్ల తరబడి ఉన్న వారికి ఇవ్వకుండా,వలస వచ్చిన వారికి ఇండ్లు పంపిణి చేస్తున్నారన్నారు.కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కొందరు చోటా నాయకులు కమీషన్లు పుచ్చుకునే స్థితికి దిగజారారన్నారు.కమీషన్లు పుచ్చుకునే దొంగ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఒకపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే,కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్మలఅదిలాబాద్ జిల్లా కార్యదర్శి జే.రాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,బి.వెంకటనారాయణ, ఏం. హరిత, సునారికారి రాజేష్, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్, లింగన్న, స్వామి, గుట్ల ప్రసాద్, మాన్క శ్రీనివాస్, సత్తన్న రాములు పాల్గొన్నారు.

## మహిళలందరినీ చైతన్యం చేయాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** లోని మహిళ సంఘ సభ్యులకు ఆరోగ్యం పిల్లల పోషణ, పరిసరాలు పరిశుభ్రత, పారిశుధ్యం, రక్తహీనత, సమతౌల్య ఆహారం తీసుకునేలా గర్భవతిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించాలని ఎపి ఎంఎస్‌సిసిలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయగౌడ్ కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని స్థానిక సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. ఆదాయం పెరిగిన దానికి తగిన విధంగా ఖర్చులు పెరిగిన విధంగా జీవనశైలిలో మార్పులు మంచి ఆహారపు అలవాట్లు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, మంచి ఆహారపు అలవాట్లు జీవన ప్రమాణానుల పెంచుతాయని ఆరోగ్యమే మహాభాగ్యంగా మహిళలందరూ జీవించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, రిసోర్స్ పర్సన్లుగా డీపీఎంయ సాయిలు, శ్రీనివాస్, సరోజిని గంగాధర్, రాజేందర్ అన్ని మ ండలాల ఎపీయంలు, సీసీలు పాల్గొన్నారు.

## జడ్‌పిహెచ్‌ఎస్ బినోల విద్యార్థినికి డిఈఓ ప్రశంస

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** బినోల ఉన్నత పాఠశాల విద్యార్థిని కన్నం భవాని అడిగిన ప్రశ్నకు ప్రధానమంత్రి నుండి పరీక్షపే చర్చలో భాగంగా జవాబు వచ్చింది. దేశంలో కొంతమంది విద్యార్థులకు మాత్రమే వచ్చే ఈ అవకాశం మన జిల్లా విద్యార్థినికి రావటంతో జిల్లా విద్యాధికారి అశోక్ విద్యార్థినిని గైడ్ ఉపాధ్యాయురాలు టి.సరిత, పాఠశాల హెచ్‌ఎం మోహన్‌రెడ్డి ఉపాధ్యాయులను ప్రశంసించారు.

## భాష్యం స్కూల్‌లో పుల్వామా జవాన్లకు ఘనంగా నివాళులు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ నందు భాష్యం హై స్కూల్ లో విద్యార్థులు,ఉపాధ్యాయులు పూల్వామా లో 2019 ఫిబ్రవరి 14న జరిగిన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల యొక్క ప్రాణత్యాగాలను స్మరిస్తూ కొవ్వతులతో ఘనంగా నివాళులు అర్పించిన భాష్యం హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఆ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ పూంద్రు సుధాకర్ రెడ్డి,డైరెక్టర్ ప్రియకపిల్,కరస్పాండెంట్ కౌశిక్,ప్రిన్సిపాల్ ప్రశాంత్,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మోటర్ స్టాటర్ల కాపర్ వైర్ దొంగిలించిన గుర్తు తెలియని దొంగలు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలం బాధన్ కుర్తి గ్రామ సమీంలో గల గోదావరి నది ఒడ్డున ఉన్న రైతుల పొలాల నుండి 50 మీటర్ల వరకు మోటర్ స్టాటార్ నుండి కాపర్ వైర్ ను దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు,బాధన్ కుర్తి రైతు లక్ష్మి రాజం తన పొలం నుండి కాపర్ వైర్ నీ దొంగిలించారు.తెలిపారు.తాను మాట్లాడుతూ గురువారం రోజున ప్రతి రోజులనే పొలంకి మోటర్ ద్వారా నీరు పారించి సాయంత్రం ఇంటికి వెళ్ళనని లలో తిరిగి శుక్రవారం ఉదయం వచ్చి చూడగా తన పొలం నుండి మోటర్ వరకు గల వైర్ నుండి కాపర్ దొంగిలించారని తెలిపాడు.అదే విధంగా నా ఒక్కడి పొలం నుండే కాక చుట్టూ పక్కల గల రైతులు శ్రీను,నర్సయ్య,వెంకట రాజం,శంకర్,వెంకటరములు,బీమేశ్,గంగారెడ్డి,రాజేందర్,లను చెందిన 9 మంది రైతుల మోటర్ స్టాటర్ల నుండి కాపర్ వైర్ నీ దొంగిలించారు అని వాటి విలువ కనీసం 70000 వరకు ఉంటుందని రైతులు వాపోయారు.దుండగులను పట్టుకొని తమకు న్యాయం చేయాలని రైతులు తెలిపారు.

## సేవలాల్ మహారాజ్ జయంతికి నిధులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** సంత్ శ్రీశ్రీశ్రీ సేవలాల్ మహారాజ్ జయంతికి నిధులు అన్ని తండాలకు అందేలా చూడాలని రూరల్ ఎమ్మెల్యే బూపతిరెడ్డికి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చౌహాన్ మోహన్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు విఠల్‌నాయక్ కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. శనివారం అన్ని తండాలలో సేవలాల్ మహారాజ్ జయంతిని జరుపుకుంటారని ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వచ్చే ఫండ్ అందరికి అందేలా చూడాలని కోరామన్నారు. ప్రతి తండా నుంచి బంజారా బిడ్డలను భాగస్వామ్యం చేసి మండలంలో జరిగే కార్యక్రమంలో బంజారా బిడ్డలను కలుపుకుని పోవాలని ఖచ్చితంగా బోగ్ బండార్ కార్యక్రమాలను అందరి సమక్షంలో నిర్వహించాలని కోరామన్నారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం తరపున నియోజకవర్గంలోని ఒక మండలంలో అధికారికంగా నిర్వహిస్తామని, మిగతా మండలాల్లో కూడ ఈ కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమాలలో ప్రతిఒక్క బంజారా బిడ్డ హాజరు కావలని భూపతిరెడ్డి సూచించారు. జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ రవినాయక్, రూరల్ ఇన్‌చార్జి సరిచంద్‌నాయక్, భీమ్‌గల్ మండల యూత్ అధ్యక్షులు భూక్యా రమేష్‌నాయక్, ధర్పల్లి యువనాయకులు హంసర్‌నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా మందపెల్లి పెద్దమ్మ జాతర..

**ప్రజాపక్షం/ఖానాపూర్:** పెంబి మండలంలోని మందపెల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది.ఈ జాతర లో ముఖ్య గట్టలు పెద్దమ్మ తల్లి అమ్మవారి గజాలను గోదావరికి తీసుకెళ్ళి గోదావరి జలాలతో స్నానం ఆచరిస్తారు.జాతర రోజు పెద్దమ్మ తల్లి కళ్యాణం,అగ్ని గుండలు దాటుట,బలిహారం,అదే విధంగా అన్న ప్రసాదం (అన్నదానం) ఘనంగా పెద్దమ్మ పండుగ జాతర మహోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ జాతరకు ఖానాపూర్ పెంబీ మండల లనుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## యువజన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష ప్రమాణస్వీకారణలో యువ నాయకులు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణస్వీకారానికి ఖానాపూర్ నుండి వెళ్లిన కాంగ్రెస్ యువ నాయకులు,ఇందులో భాగంగా హైదరాబాద్ అమరవీరుల స్తూపం నుండి గాంధీ భవన్ వరకు జరిగిన భారీ ర్యాలీలో పాల్గొని యువజన అధ్యక్ష ప్రమాణస్వీకారానికి హాజరైనమనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరకిల్ల పరమేశ్వర్,ఖానాపూర్ మండల అధ్యక్షుడు మోర్తాటి వంశి,కడెం మండల అధ్యక్షుడు రెంకల శ్రీనివాస్ యాదవ్,ఉట్నూర్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్,నాయకులు మెస్రం హరి,తదితరులు పాల్గొన్నారు.

## జవానుల త్యాగాలు మరువలేం..

**ప్రజాపక్షం/కుంటాల :** పుల్వామా దాడిలో అసువులు బాసిన జవానుల త్యాగాలను మరవలేమని సృజన విద్యా నిలయం ప్రధానోపాధ్యాయులు కొత్త కాపు గంగన్న అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సృజన విద్యా నిలయం,శాంతినికేతన్ పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి ముందుగా సైనికుల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.కొవ్వొత్తులు వెలిగించి వీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు.దేశం కోసం ప్రానాలర్పించిన జవాన్ల అత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయులు,విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.శాంతినికేతన్ ప్రిన్సిపల్ సంతోష్ మాట్లాడుతూ..దేశ సరిహద్దులో రాత్రీపగలు తేడా లేకుండా అహర్నింశలు,దేశ రక్షణ కోసం కాపలా కాస్తూ ఉగ్రవాదుల చేతిలో హతమైన వీర జవాన్ల త్యాగం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సాగిన కుస్తీ పోటీలు..

**ప్రజాపక్షం/ముథోల్:** మండలంలోని ఎడబిడ్ గ్రామంలో ప్రారంభమైన మల్లన్న దేవుని జాతర అంగరంగ వైభవంగా జరుగుతోంది.జాతర ఉత్సవాలో భాగంగా శుక్రవారం పెద్ద ఎత్తున కుస్తీ పోటీలు నిర్వహించారు.మల్లన్న దేవున్ని దర్శించుకోవడానికి ప్రజాప్రతినిధులు వచ్చి కుస్తీ పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేశారు.పెద్ద ఎత్తున జరిగే కుస్తీ పోటీల్లో పాల్గినడానికి మళ్ళయోధులు సైతం ఆయా ప్రాంతాల నుండి తరలివచ్చారు.ప్రతి ఏటా సుమారు లక్ష రూపాయలతో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.ఇక్కడ జరిగే జాతరకు నిర్మల్ జిల్లా నుండి కాకుండా అదిలాబాద్,మంచిర్యాల,మహారాష్ట్ర నుండి సైతం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి మల్లన్న దేవుని దర్శించుకున్నారు.కోరిన కోరికలను తీర్చాలని నిలువెత్తు బంగారాన్ని(బెల్లం) సమర్పించారు.మొక్కిన మొక్కులు ఫలించడంతో కొందరు భక్తులు ఆలయంలో సాముహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు.ఈ జాతర సందర్భంగా సుమారు 20 వేలకుపైగా భక్తులు తరలివచ్చి మల్లన్న దేవుని దర్శించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావుపటేల్,మాజీ వైస్ ఎంపీపీ లావణ్య రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ స్వర్ణలత దత్తు,నిమ్మమ పోతన్న నాయకులు విట్టల్ రెడ్డి,ఆలయ నిర్వాహకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే... గోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం

**రామకోటి సంస్థకు 250 కిలోల గోటి తలంబ్రాల అందజేత**
**భద్రాచల క్షేత్రంలో రామకోటి రామరాజుకు సన్మానం**
**రాష్ట్రం నుండి గజ్వేల్ రామకోటి సంస్థకు అరుదైన గౌరవం**

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గోటి తలంబ్రాల దీక్షకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచల క్షేత్రంలో గోటి తలంబ్రాల దీక్షలో భాగంగా 250 కిలోల వరి ధాన్యం రామరాజుకు అందజేసి ఏఈఓ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణంలో గోటితో ఒలిచిన తలంబ్రాలు వినియోగించడం సాంప్రదాయం కాగా, ఈ గోటి తలంబ్రాల దీక్షలో ధార్మిక సేవా సంస్థలకు చోటు కల్పించగా, అందులో తెలంగాణ రాష్ట్రం నుండి సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త



సమాజం సంస్థకు ముచ్చటగా మూడోసారి అరుదైన అవకాశం దక్కింది. అయితే 250 కిలోల గోటి తలంబ్రాలకు (వరి ధాన్యం) ప్రత్యేక పూజలు జరిపి రామకోటి రామరాజుకు అందజేశారు భద్రాచల ఏఈవో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 26 ఏండ్లుగా చేస్తున్న ఆధ్యాత్మిక సేవ, కృషి, పట్టుదలతో అవకాశం లభించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాల్లో రామ భక్తులను సమీకరించి రామనామ స్మరణ మధ్య గోటితో ఓలిపించి భక్తితో కళ్యాణానికి 2సార్లు అందించినట్లు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టి పలువురికి ఆదర్శంగా నిలిచి రామనామమే శాశ్వతమని భావిస్తూ భక్తిమార్గం వైపు మళ్లించి రామకోటి రామరాజు మరో భక్త రామదాసుగా కీర్తించక తప్పదని అన్నారు. రామకోటి రామరాజు మాట్లాడుతూ గోటి తరంబ్రాల దీక్షలో భాగస్వాములు అవ్వడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో భగవన్నామస్మరణ, ఆధ్యాత్మిక చింతన అలవర్చడం తన ప్రధాన లక్ష్యమని వివరించారు.

## ఫోక్ సాంగ్ ప్రోమోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ సిరి మువ్వలు యూట్యూబ్ ఛానల్ బ్యానర్ పై రూపొందించిన సుడు సుడే పిల్లో రాధమ్మ అనే ప్రోమోను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో రాధమ్మ పాట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నర్సాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీశైలం పాటను రచించి రూపొందించి స్థానిక కళాకారుల చేత రాధమ్మ అనే ఫోక్ సాంగ్ ను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం సమాజంలో సోషల్ మీడియా యూట్యూబ్ లాంటి చానల్స్ ఎంతో అభివృద్ధి చెందడంతో ఇలాంటి యూట్యూబ్ ఛానల్ ద్వారా తన సొంత పాటలను చిత్రీకరించి ప్రజల్లో ఆదరణ పొంది నర్సాపూర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చి రానున్న రోజుల్లో మరెన్నో పాటలను చిత్రీకరించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బాబ్యానాయక్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్, సూరారం నర్సింలు తదితరులు ఉన్నారు.

## పోలింగ్‌స్టేషన్ స్టేషన్‌ను ఆర్డీఓ తనిఖీ

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 27న గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్‌ను శుక్రవారం నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్‌రెడ్డి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని తహశీల్దార్ కమలాద్రికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఉద్యమంలా వృక్షార్చన

**ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



**ప్రజాపక్షం/గజ్వేల్:** తెలంగాణ రాష్ట్ర సాధకులు, అభివృద్ధి ప్రదాత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఈనెల 17వ తేదీన ఉద్యమంలా వృక్షార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని చారిత్రాత్మక నిర్ణయాలతో అన్ని రంగాల్లో తీర్చిదిద్ది దేశంలో ఆదర్శంగా తెలిపిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా మానవ మనుగడ, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సంతోష్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న వృక్షార్చనలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రకృతి పరిరక్షణ, ప్రగతి పచ్చదనం కోసం కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామం, పట్టణాల్లో ప్రకృతి వనాలు, అర్బన్ పార్కులు ఏర్పాటుతో పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. 286 కోట్ల మొక్కలు నాటి సంరక్షించగా, 8 శాతం అటవీ సంరక్షణ, పెంపుదల జరిగినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, రాష్ట్ర నాయకులు రాజారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మాజీ కౌన్సిలర్లు, నేతలు శ్రీనివాస్ గుప్త, కూరాకుల శ్రీనివాస్, మార్కంటి కనకయ్య, గుంటూకు రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల దేవేందర్, ఉమర్, జాఫర్ ఖాన్, డ్రైవర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ కు, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డికి, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి గంటారెడ్డి తిరుపతి రెడ్డికి, ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని, వెంకటాపూర్ కే గ్రామానికి చెందిన విఆర్ఎస్ నాయకులు కాస దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి కొండాపూర్ గ్రామ శివారులో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అవమానం అందివ్వడం జరిగిందని తెలిపారు. ఆదివారం రోజు లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం జరుగునని సోమవారం ఎడ్లబండ్ల తిరుగుడు కార్యక్రమం ఉంటాడని అన్నారు. ప్రతి సంవత్సరం మాఘమాసం నెలలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బైండ్ల వారి ఆటపాటలతో డప్పు చప్పులతో భారీ ఎత్తున ఊరేగింపు తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ సిద్ధ రాములు, కల్వకుంట పిఎసిఎస్ డైరెక్టర్ మహిపా ల్, వార్డు మెంబర్ అక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ ,స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః స్కూల్ గ్రాంట్ స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలని ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కొనుగోలు చేసిన సామాగ్రికి సంబంధించిన రికార్డులు మెయింటైన్ చేయాలని విద్యా శాఖ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అదికారులకు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. తన చాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి సంరక్ష కో ఆర్డినేటర్లు డిసి ఈబి కార్యదర్శి తో విద్యాశాఖ కార్యక్రమాలు పదోతరగతి వార్షిక పరీక్షలు పాఠశాలలకు విడుదలైన నిధులు గురించి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ పాఠశాలకు విడుదలైన నిధులను ప్రధానోపాధ్యాయులు ,పాఠశాలల అవసరాలకు ఖర్చు చేయాలని స్కూల్ గ్రాంటు స్పోర్స్ట్ గ్రాంటు ఇతర నిధులను వెంటనే ఖర్చు చేసి కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయికి సంబందించి లెక్కలను రికార్డులను మెయింటైన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయుల తో మాట్లాడి పాఠశాలకు వచ్చిన నిధులు ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల ఖర్చు వివరాలు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో టైం ్ధం ప్రకారం స్నాక్స్ అందించాలని తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మొక్కలతో రైతులకు అధిక లాభాలు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండలంలోని తుజాల్. పూర్. గ్రామంలోనికి చెందిన రైతు .శ్రీనివాస్ . 2. ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం జరిగింది. అదే విధంగా శివ్వంపేట మండలంలోని గంగాయిపల్లి గ్రామంలోని కి చెందిన రైతు తారా బాయి 10 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. అయితే వ్యవసాయం, వ్యవసాయ మరియు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యా రాణి, నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారి దీపిక, శివ్వంపేట వ్యవసాయ అధికారి లావణ్య, ఏఈఓ రవి వర్మ, ఆయిల్ పామ్ అధికారులు అజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రేగోడ్‌లో యువతి అదృశ్యం



**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడు ఇంట్లో నుంచి వెళ్లిన యువతి కనిసించడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రేగోడు ఎస్ఐ పోచయ్య శుక్రవారం తెలిపారు రేగోడు గ్రామానికి చెందిన గౌండ్ల నవ్య ఈనెల 13న సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు నవ్య బిటెక్ చదువుతుండగా15 రోజులగా ఇంటి వద్ద ఉంటుందని మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పోచయ్య తెలిపారు.

## చల్మెడ ప్రాథమిక పాఠశాలలోస్వయంపాలన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోగల చల్మెడ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరి అన్నితరగతుల్లో విద్యాబోధన చేశారు. వీరిలో ప్రధానోపాధ్యాయులుగా ప్రేమ్ కుమార్, ఎంఈఓ గా రిషిక, డీఈవోగా భరత్ తేజ, మహిళా ఉపాధ్యాయులుగా అనూష, శరణ్య, నవనీత అలాగే తరగతి ఉపాధ్యాయులుగా చరణ్, నితీష్, రంజిత్ పీఈటీలుగా రుత్విక్, శ్రీవర్ధన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం మోహన్, మమత, జ్యోతిలక్ష్మి నవీన్ రత్నాకర్, మమత పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు

**ప్రజాపక్షం/ హత్నూర :** హత్నూర మండలం కాసాల గ్రామ శివారులోని సర్వే నెంబరు 336 లో ఆక్రమణకు గురైన అస్సైన్మెంట్ ప్రభుత్వ భూమిలో హత్నూర తహసీల్దార్ పర్విన్ షేక్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడుతున్నారని వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం చట్టరీత్యా నేరమని సర్వే నెంబర్ 336 ప్రభుత్వ భూమిలో ఎవరైనా ఆక్రమణకు పాల్పడిన ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డును తొలగించిన ప్రభుత్వ భూమి ఆక్రమణ చట్టం క్రింద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రాజీపడదగు కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌విపి సూర్య చంద్రకళ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు మార్చి 3వ తేదీన నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శుక్రవారం ములుగు బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్‌విపి సూర్య చంద్రకళ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారానికి ములుగు బార్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ టి కన్నయ్య లాల్, ఎమ్ వినయ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్‌కుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, న్యాయవాదులు బాలుగు చంద్రయ్య, కొండి రవీందర్, మేకల మానస, ఓ రాజేందర్, రంగోజు సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## 20న న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం, తెలంగాణలో ప్రజాసామిక వాతావరణం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం నాయకులు హనుమకొండ కాళోజి జంక్షన్లో పోస్టర్ ఆవిష్కరించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించింది.కానీ 14 నెలలు దాటినా అమలులోకి రాలేదని వారు విమర్శించారు. రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12,000కి కుదించిందని గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చేసిన వాగ్దానాలు అమలు కాలేదని తమ ప్రభుత్వం రావడంతోటే అర్హులైన అందరికీ ఇల్లు కట్టిస్తామని చెప్పి ఇప్పుడు అధికార పార్టీ పార్లమెంటు ఇతర శాసనసభ్యులతో కూడిన కమిటీ ఇండ్ల మంజూరు ఖరారు చేస్తుందని చెప్పడం హాస్యాస్పదమని వారన్నారు.ఇప్పటికే గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇల్లు ఇస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. చేయూత పెన్షన్ పథకం 4000గా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500,రూ.500 కే వంటగ్యాస్ సిలిండర్ ప్రారంభమైనా అది అమలు జరగడం లేదన్నారు .వరి ధాన్యానికి క్వింటాల్కు 500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని వారు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఫారెస్ట్ ప్రాంతాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని ఇవే కాక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఏఐకేఎంఎస్ నాయకులు ఇనుముల కృష్ణ, మన్నే కరుణాకర్, పి డి ఎస్ యు నాయకులు మర్రి మహేష్, ఉడుత గణేష్, పవన్, సుమన్, శ్రీనివాస్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు అక్రమాలపై విచారణ చేపట్టాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** పత్తి పంట కొనుగోలులో భారీ అక్రమాలకు పాల్పడిన వ్యవహారంలో విజిలెన్స్ అధికారులచే విచారణ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ములుగు జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ పత్తి పంటలను దళారుల ప్రమేయం లేకుండా ఒక ఎకరం భూమి కలిగి పట్టా పాస్ బుక్ ఉండి వ్యవసాయశాఖలో రైతు పేరు పంట నమోదు కలిగిన రైతు ఎకరానికి 12 క్వింటాల్ పత్తి అమ్ముకొనుటకు ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సందర్భంలో కొంత మంది రైతుల పంట నమోదు వ్యవసాయశాఖలో లేని రైతుల కోసం వ్యవసాయశాఖ అధికారులచే పంట ధృవీకరణ పత్రం తాత్కాలికంగా ఇచ్చేందుకు వీలు కల్పించారని, దీనిని అదునుగా చేసుకొని ప్రయివేట్ దళారులు అధికారులకు లంచాలు ఇచ్చి ఒక ఎకరం ఉన్న పేపర్లను 10 ఎకరాలుగా తప్పుడు పేపర్లు సృష్టించి మార్కెటింగ్ శాఖ, కంప్యూటర్ ఆపరేటర్‌లు ఇష్టారాజ్యంగా టెంపరరీ రిజిస్ట్రేషన్ పేపర్ ఇచ్చి కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయశాఖ, ప్రయివేట్ దళారుల కుమ్మక్కై భారీ అక్రమ పత్తి కొనుగోలు జరిగాయని గత రెండు రోజులుగా దినపత్రికలో వార్తా కథనాలు వస్తున్నాయి. కావున ములుగు జిల్లాలో కూడా జరిగిన అవకతవకల గురించి విజిలెన్స్ ద్వారా పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ములుగు ఆర్‌డిఓ వెంకటేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, బైకని మహేందర్, హేమాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త బంజారాలకు ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్

**ప్రజాపక్షం/ఖానాపూర్:** జంజారాల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని ఖానాపూర్ మండలం యాప చెట్టు తండా మాజీ ఉప సర్పంచ్ మూడు దేవేందర్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో బంజారాలు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మాజీ ఉప సర్పంచ్ మూడు దేవేందర్ మాట్లాడుతూ పూర్వం బంజారాలు సంచార జాతులుగా వివిధ ప్రదేశాల్లో తిరుగుతు జీవనం సాగించేవారు, వారికి తండాలు ఏర్పాటు చేసుకునే విధంగా బంజారాలకు ప్రత్యేకమైన పూజా విధానం, పండగలు చేసుకునే విధానం, పెళ్ళి ఆచారాలు ఒక క్రమ పద్ధతిలో కూర్చిని మహాజ్ఞాని సేవాలాల్ మహారాజ్ సామాజిక సేవకుడిగా, ప్రతి తండా తిరిగి బంజారాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు చూపేవాడు, ఆయన వివాహం చేసుకోకుండా తన జీవితాన్ని జాతికి అంకితం చేశారు. నాటి బ్రిటీష్ పరిపాలకులు చేస్తున్న మత మార్పిడులకు, శిక్షించే విధానాలకు వ్యతిరేకంగా జాతి రక్షణ కోసం పోరాడాడన్నారు. నిజాం రాజు, అలాగే సూరజ్ ఖండ్ రాజులు, బంజారాలు అడవుల్లో జీవిస్తున్న అమాయకులకు బంధిస్తుంటే వారితో పోరాడి విముక్తి కలిగించాడన్నారు. అలాగే నేటి హైదరాబాద్‌లోని మహారాజ్ గంజ్ అనే ప్రాంతం సేవాలాల్ మహారాజ్ పేరు మీద ఉందన్నారు. ప్రతి బంజారా ఒక సైనికుడి వలే తన జాతి సంరక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అందుకే బంజారాలు ఆయనను గుర్తు చేసుకుంటు ఆయనకు ఎంతో ఇష్టమైన లాప్సి, చుర్మోలను నైవేద్యంగా బోగ్ బండారో ఎంతో భక్తి శ్రద్ధలతో ఇప్పటికి నిర్వహిస్తున్నారన్నారు. బంజారా జాతి ఉన్నతికి కృషి చేసిన తమ పూర్వీకులను, ముఖ్యంగా సేవాలాల్ మహారాజ్‌పై గల భక్తిని, ప్రేమగా నడిపించేందుకు సంత్ సేవాలాల్ మహారాజ్ అవతరించారు. ఆయన చూపిన మంచి మార్గంలో బంజారాలు నడవాలని, మన సంస్కృతి సాంప్రదాయాలను తండాలను కాపాడుకోవాలని మూడు దేవేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆట వస్తువుల వితరణ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** లయన్స్ క్లబ్ సభ్యులు హై స్కూల్ విద్యార్థులకు ఆట వస్తువులను అందించి తమ ఉదారత చాటుకున్నారు. లయన్స్ క్లబ్ హనుమకొండ రాయల్స్ ప్రెసిడెంట్ లయన్ దీటి వెంకటసుబ్బయ్య, జిఎస్‌టి కో ఆర్డినేటర్ లయన్ రేవూరి రమణారెడ్డి అందించిన స్పోర్ట్స్ కిట్టు, ఎగ్జామ్ ప్యాడ్స్, ఇంగ్లీష్ డిక్షనరీలు, పెన్నులు, పెన్సిల్లు, క్యారం బోర్డ్స్, క్రికెట్ బ్యాట్స్,షటిల్ బ్యాట్స్, నెట్టు, వాలీ బాల్స్, రింగులు, ఇతర ఆట వస్తువులను నాచినపల్లి జడ్పీపి హై స్కూల్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌డిలు, ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.



## దాతలు సహాయం మరువలేనిది

ఆలయ పూజారి మానుపెల్లి వేణు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో బోరు నర్సాపూర్ గ్రామంలో గౌరారం వాగు ఒడ్డున స్వయంభుగా వెలసి ఉన్నటువంటి శ్రీ మహా కనుకదుర్గమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి తమ వంతుగా విరాళంగా బోరు నర్సాపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త కడియాల సుదర్శన్ ఆలయ ప్రధాన పూజారి మానుపెల్లి వేణుకు రూ.21వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మానుపెల్లి వేణు మాట్లాడుతూ అమ్మ కనుకదుర్గమ్మ ఆలయానికి విరాళంగా సహాయం చేసిన సుదర్శన్‌కు అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ మండలంలో మరి కొంత మంది మహానుబావులు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, భక్తులు గుడి నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం చేసి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు అయ్యి దుర్గమ్మ దీవెనలు పొందాలని కోరారు.

## సేవాలాల్ మార్గంలో యువత నడవాలి : తహసీల్దార్ శ్వేత

**ప్రజాపక్షం/గూడూరు:** గిరిజన లంబాడీల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మార్గంలో యువత నడవాలని గూడూరు తహసీల్దార్ శ్వేత పిలుపునిచ్చారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎస్‌టివిఎస్ టీబీఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సంధ్బంగా అతిధిగా హాజరైన గూడూరు తహశీల్దార్ శ్వేత మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం ఆధ్యాత్మిక గురువు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని గూడూరు మండల కేంద్రంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని 300 సంవత్సరాల ముందు గిరిజనుల యొక్క ఆచారల కట్టు బాట్లను ఆద్యాత్మికంగా ఆలోచించి విచ్చిన్నమవుతున్న గిరిజన సంస్కృతి సాంప్రవాయాలను కాపాడే విధంగా వివిద ప్రాంతాలలో తిరుగుతూ బంజారాలను కాపాడే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో వీరస్వామి,ఎస్సైఐ గిరిదర్ రెడ్డి, రాగం పరశురాములు, పింగిలి శ్రీనువాస్,మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్ చెల్పూరి వెంకన్న,వాంకుడోత్ కోమ్మాలు, శ్రీపాల్ రెడ్డి,బానోత్ రామన్న నాయక్,భూక్య సురేష్,తదితరులు పాల్గోన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**ప్రజాపక్షం/దంతాలపల్లి:** కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నుంచి యుపిఎస్ అమలు చేయనున్న సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరి పెన్షన్ విదానాన్ని యుపిఎస్‌కి కాకుండా సిపిఎస్‌ని రద్దు చేసి నేరుగా పాత పెన్షన్ విధానంలోకి మార్చాలని కోరుతు శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోలిపాక వెంకటస్వామి తివ్రంగా వ్యతిరెకించారు. మండలంలో ప్రచారంలో భాగంగా పలు చోట్ల పాల్గోని మాట్లడారు.సిపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పోరాడుతుండగా ఇపుడు కేంద్రం యుపిఎస్ విదానాన్ని తీసుకురావడం గర్హనీయమన్నారు.అగు సిపిఎస్ ఇటు యుపిఎస్ రెండు కుడా కార్పోరేట్ వ్యవస్థను బ్రతికించడానికే తప్పితే సగటు ఉద్యోగ ఉపాధ్యాయునికి మేలు చేసేవి కావని ,2004 లో సిపిఎస్ వచ్చినప్పుడు మేము లేము కాని ఈ రోజు యూపిఎస్ ను అడ్డుకోవడానికి సిపిఎస్ సంఘం ఉంది.అంతె కాకుండా చట్టసభల్లో గోంతు వినిపించడానికి ఈ సారి ఎమ్మెల్సీ గా పోటి చేస్తున్నామని తప్పకుండా ఎన్నికల్లో గెలిచి పాత పెన్షన్ సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిటకోల సత్యనారయణ,మార్త శ్రీనివాస్,ప్రవీణ్,తదితరులు పాల్గోన్నారు.